( భోజన విరామం కొరకు సభను గం.1.31ని.లకు వాయిదా వేయడమైనది)

3.20 ని. AFTER LUNCH-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3.18 PM

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

ANNOUNCEMENT

MR. CHAIRMAN:- I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 27.03.2018:

1. The Telangana Appropriation Bill, 2018 (L.A.Bill No.7 of 2018).

2. The Telangana Appropriation (No.2) Bill, 2018 (L.A. Bill No.8 of 2018)."

The above Bills will be taken-up now itself.

I request the Minister for Finance to move the Motion for consideration of the Bills.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):- Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2018 (L.A.Bill No.7 of 2018) and the Telangana Appropriation (No.2) Bill, 2018 (L.A.Bill No.8 of 2018) be taken into consideration."

MR. CHIRMAN:- Motion moved. Now, discussion on consideration of both the Bills.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు**:- అధ్యక్షా, బహుశా ఇదే ఆఖరి పూర్తి బడ్జెట్ అని భావిస్తున్నాం. తరువాత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉంటుంది. ఈ అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టి, అనేక అంశాలపైన చర్చించడం జరిగింది. కొన్ని అంశాల గురించి ఆర్థిక శాఖ మంత్రి గారు చెప్పారు. మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా మన శాసన పరిషత్తుకు వచ్చి అనేక విషయాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు అయింది. ఈ నాలుగు సంవత్సరాలలో అనేక విషయాల మీద ఇటు మ్యానిఫెస్టోలో గాని, ఇతర విషయాలపైన గాని వారు చాలా వాగ్దానాలు చేశారు, వందశాతం అమలు పరుస్తున్నామని చెబుతున్నారు. ముఖ్యమైన పథకాలను ప్రవేశపెడుతూ దేశంలోనే అందరికంటే ముందు ఉన్నామని ప్రతిసారీ చెబుతున్నారు చాలా సంతోషం. అయితే కొన్ని విషయాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరముంది. ప్రాపగాండా కల్చర్ ఈమధ్య కాలంలో చాలా చూస్తున్నాం.

ఒక వార్తా పత్రికలో మొదటి పేజీలో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వాలంటే దాదాపు రూ.60.00 లక్షలు ఖర్చవుతుంది. మనం చేసే పని ఎంత? అడ్వర్‌టైజ్‌మెంట్‌కి చేసే ఖర్చు ఎంత? ప్రాపగాండా ఎంత? అనేది ఒకసారి మనం ఆలోచించాలి. తెలంగాణలో చారాణ కోడికి బారాణ మసాల అనే ఒక సామెత ఉంది. మనం చేసింది ఎంత? చూపిస్తుంది ఎంత? ఇటువంటి ప్రాపగాండాను చూసి మురిసిపోయి, ప్రజలను ప్రభుత్వం తప్పు దారి పట్టిస్తున్నది. ఈ సభలో అనేకసార్లు విద్యా వ్యవస్థ మరియు విశ్వ విద్యాలయాల గురించి చర్చించడం జరిగింది. ఎందుకంటే నేను కూడా అకాడమిక్ కుటుంబం నుంచి వచ్చాను. మా తండ్రి గారు కూడా విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా పనిచేశారు. నా నియోజకవర్గం కూడా పట్టభద్రుల నియోజకవర్గం కాబట్టి ఆ సబ్జెక్ట్ గురించి మాట్లాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈరోజు ప్రభుత్వం కెజి టు పిజి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మొదటి రెండు సంవత్సరాల వరకు వినడానికి చాలా బాగుంది. కాని కెజి టు పిజి గురించి ఇన్ని రోజులు సభలో చూసిన తరువాత నాకు అర్థమైంది ఏమిటంటే, ఒక్కో కులానికి గురుకులాలు, పంతులు లేని గురుకులాలు – ఈ విధంగా కెజి టు పిజి ఉంది. వాస్తవానికి ఈ గురుకులాల కాన్సెప్ట్ ప్రాచీన భారతదేశంలో గురు ఆశ్రమం నుండి వచ్చిన కాన్సెప్ట్. అందులో విద్యార్థికి 24 గంటలు చదువు మీద నిమగ్నం చేసి, మంచి బోధన ఇచ్చి ఇతర co-curricular activities ఉండే విధంగా మన రాష్ట్రంలోని గురుకులాలు పనిచేయవలసిన అవసరం ఉంది. 24 గంటలలో 8 గంటలు మాత్రమే బోధన ఉంటుంది.

ఈరోజు ప్రభుత్వం విద్యార్థులకు గుడ్డు, నాన్ వెజ్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలు చేస్తోంది. వీటితోపాటు మంచి బోధన కూడా ఇస్తారా? అని ప్రభుత్వాన్ని అడగవలసిన అవసరం ఉంది. ఎన్ని గురుకులాలలో నాణ్యమైన ఉపాధ్యాయులను నియామకం చేశారు? ఎన్ని గురుకులాలు ఈరోజు సొంత భవనాలలో నడుస్తున్నాయి? ఎన్ని గురుకులాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి? మీరు